'కదిరి'కి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : హైదరాబాదులో కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు నివాసానికి కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ వెళ్లి భోగి పండుగ, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఇరువురు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కనిగిరి నియోజకవర్గంలోని ప్రజలకు సోదర సోదరీ మణులకు శ్రేయోభిలాషులకు మిత్రులకు వారి కుటుంబ సభ్యులకు మకర సంక్రాంతి, ముక్కనుమ శుభాకాంక్షలు కదిరి, దారపనేని తెలియజేశారు. ఈ సంక్రాంతి పండుగ ప్రజల జీవితాలలో సరికొత్త వెలుగులు నింపాలని కనుమ పండుగను ప్రజలందరూ కమనీయంగా జరుపుకోవాలని కదిరి బాబురావు, దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-కనకనమిట్ల : మండలంలోని గొట్లగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను శనివారం మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డిలు ప్రారంభించారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని ఈ పోటీలను నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డిలు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని గ్రామస్థాయిలో సంప్రదాయ కేడైన కబడ్డీ పోటీలు జిల్లా స్థాయిలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీలలో మొత్తం 35 జట్లు పాల్గొన్నాయని శనివారం జరిగిన పోటీలలో పెదారికట్ల, పాతపాడు, నాగంపల్లి, గరిమెనిపెంట, గొట్లగట్టు జట్లు గెలుపొందాయని నిర్వాహకులు గుమ్మా శ్రీనివాసులు, నాగం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఉప్పుటూరు శ్రీనివాసులు, రవి, బాల గురవయ్యలు న్యాయం నిర్ణేయతలుగా వ్యవహరించారు.

జీవో నంబర్ - 1 ప్రతులను దహనం చేసిన టీడీపీ

విశాలాంధ్ర-తాళ్లూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధినాయకులు ఇచ్చిన పిలుపుమేరకు శనివారం భోగి పండుగ సందర్భంగా ప్రతిపక్షాల గొంతు నొక్కే జీవో నెంబర్-1 ప్రతులను భోగి మంటల్లో వేసి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబులరెడ్డి, గ్రామ సర్పంచ్ గురవారెడ్డి, పార్టీ నాయకులు శనివారం ఉదయం తురకపాలెం గ్రామంలో భోగిమంటల్లో జీవో ప్రతులను తగులబెట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగా వస్తున్న హక్కులను కాలరాస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం జీవో నెంబర్-1ని నిరసిస్తూ వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనగా, నినాదాలు చేస్తూ మంటల్లో జీవో ప్రతులను కాల్చివేశారు. అదేవిధంగా తురక పాలెం గ్రామంలో సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో యువ నాయకులు, నాగంబొట్లవారిపాలెం, శివరామపురం, రమణాల వారిపాలెం, విఠలాపురం, తాళ్లూరు, మల్కాపురం, బొద్దికూరపాడు గ్రామాల్లో టిడిపి నాయకులు జీవో నెంబర్-1 ప్రతులను భోగి మంటల్లో తగుల పెడుతూ నిరసన తెలిపిన వారిలో ఉన్నారు.

టీడీపీ పాలన రావాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను పురష్కరించుకొని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు యర్రగొండపాలెం మండల నాయకులతో కలిసి తెల్లవారు జామునే కదలి యర్రగొండపాలెం బస్టాండ్ సెంటర్‌లోని అబెంద్కర్ విగ్రహం సాక్షిగా బ్రిటిష్ కాలం నాటి చీకటి జీవోలను భోగి మంటలో దహనం చేసారు. సైకో పాలన పోవాలి - సైకిల్ పాలన రావాలంటూ నినదించారు. ఈ నినాదాలు తెల్లవారు జామున 4 గంటల ప్రాంతంలో బస్టాండ్ సెంటరంతా మారు మ్రోగి పోయింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, కామేపల్లి వేంకటేశ్వర్లు, పార్టీ ముస్లీం నేతలు షేక్ మస్తాన్ వలి, షేక్ ఇస్మాయిల్, ఎస్టీ నేత మంత్రునాయక్, బీసీ నేత సత్యానారయణ గౌడ్, పుల్లలచెరువు నాయకులు కాకర్ల కోటయ్య, శనగా నారయణరెడ్డి, కార్యాకర్తలు పాల్గొన్నారు.

మతస్వేచ్ఛను దూరం చేయొద్దు

విశాలాంధ్ర-చీరాల : జనవరి 23వ తేదీన 1998 మెమో రద్దు చేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పిస్తున్నామని ప్రజావేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం అన్నారు. శనివారం ప్రజావేదిక, ఆంధ్రప్రదేశ్ ఐక్య క్రిస్టియన్, ముస్లిం మైనారిటీ జెఏసి నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ జెఏసి నాయకులు షేక్ మగ్బుల్ అలీ మాట్లాడుతూ ఎస్సి క్రైస్తవులు,ముస్లింల హక్కుల కోసం ప్రజా వేదికతో కలసి పోరాడుతామని,లౌకిక భారత దేశంలో రాజ్యాంగం పౌరుడికి మత స్వేచ్ఛ హక్కును ఇస్తే పాలకులు ఆ హక్కులను దూరం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక నాయకులు పులిపాటి రవి, రామేశ్వరం కుమార్,క్రిస్టియన్ జెఏసి నాయకులు పి వసంతా రావు, టీ సాంబశివరావు, అరవింద్, ముస్లిం మైనారిటీ జెఏసి నాయకులు సాల్మన్, సిద్దిక్, అఖిల్, అమీర, ఆన్ సర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో అందరూ బాగుండాలి



విశాలాంధ్ర-చీరాల : మన చుట్టూ ఉన్న సమాజంలో అన్నీ వర్గాలు బాగున్నపుడే నిజమైన పండగ అని సీనియర్ న్యాయవాది బండారు పల్లి హేమంత్ కుమార్ అన్నారు. శనివారం నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో చిన్నరథం సెంటర్లో నేతాజీ విగ్రహం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నపుడే నిజ మైన పండుగ అన్నారు. తొలుత నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వంద మంది భిక్షాటన చేసుకునేవారు,రిక్షా కార్మికులకి అల్పాహారం పంపిణీ చేశారు. ప్రతీ నెలా రెండో శనివారం ఈ కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. ఈ నెల 23న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సమితి ప్రతినిధులు చుండూరి కృష్ణమూర్తి, పవని భానుచంద్ర మూర్తి, అబ్బు రమేష్, న్యాయవాది కనపర్తి రామారావు, అన్నంరాజు సుబ్బారావు, గంగవరపు ఆంజనేయ వరప్రసాద్, మహా నంది, నరేష్, మంకెన మణిబాబు, కటికల రవికుమార్, రామస్వామి పాల్గొన్నారు.

ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం

చీరాల

కనిగిరి

ఒంగోలు

- జీఓ నంబర్ -1ని ఉపసంహరించండి
- జీవో ప్రతులను దహనం చేసిన సీపీఐ, సీపీఎం, టీడీపీ నేతలు

ఒంగోలు

విశాలాంధ్ర- చీరాల : ప్రజల్ని కాపాడాల్సిన ప్రభుత్వం సభలు సమావేశాలలో ప్రజలు మరణిస్తున్నారనే కుంటి సాకులతో జీఓ నెంబర్ ఒకటి తెచ్చి ప్రతిపక్ష పార్టీల గొంతును నొక్కేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ప్రజాస్వామిక హక్కులను కాలరాసే జీవో నెం1 తక్షణమే ఉప సంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ అన్నారు. చీరాల గడియారస్తంభం సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీఓ నెంబర్ ఒకటిని విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ శాఖ ఏఐటీయుసి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి జీఓ ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులను తమ నిరంకుశ విధానాలతో కాలరాసేందుకు ఈ జీవోను ప్రభుత్వం తెచ్చిందని అన్నారు. స్వతంత్ర పోరాట సమయంలో బ్రిటిష్ గవర్నమెంట్ ఇటువంటి జీవోలు తీసుకోచ్చుంటే దేశానికి స్వాతంత్ర్యం వచ్చేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తెలిసి తెలియని సలహాదారులని నియమించుకొని ఇటువంటి ప్రజా వ్యతిరేక జీవోలను తీసుకురావడం సరైన విధానం కాదని ఇకనైనా ప్రభుత్వం స్వచ్ఛందంగా విరమించుకొని రాజ్యాంగ బద్దంగా పరిపాలన సాగించాలని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత ముఖ్య మంత్రి తండ్రి రాజశేఖర్ రెడ్డి రాజ్యాంగ బద్దంగా పరిపాలించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్,సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ సీపీఐ ఏరియా కార్యదర్శి సి.హెచ్ ప్రకాష్, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు అచ్యుతుని బాబూరావు, సీపీఐ సీనియర్ నాయకులు మెడ వెంకట్రావు, శ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కనిగిరి : అప్రజాస్వామిక చీకటి జీవో1ని రద్దు చేయాలని భోగి మంటలలో దహనం చేసి నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జివి రామారావు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వ పాలనలో 1861లో ఉన్నటువంటి జీవోనంబరు 1ని తీసుకొని వచ్చి ప్రజాసంఘాల గొంతు నొక్కాలనుకోవడం జగన్ ప్రభుత్వానికి తగదని అన్నారు. ప్రజాస్వామ్యత ప్రభుత్వములో ప్రజలకు స్వేచ్ఛాయత హక్కులు ఉన్నాయని వాటిని హరించటం జగన్ ప్రభుత్వానికి తగునా అని ప్రశ్నించారు. ఇటువంటి చీకటి జీవోలను ప్రభుత్వ వెంటనే రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా అఖిలపక్ష పార్టీలు ప్రజాసంఘాల పిలుపులో భాగంగా కనిగిరి మండలం ఏరువారిపల్లి గ్రామ శాఖలో జీవో ప్రతులను దహనం చేయడం జరిగింది. జగన్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ఎంతో గొప్పలు చెప్పుకుంటుందని ప్రజల హక్కులను హరించడం కాలరాయడమే జగన్ ప్రభుత్వానికి ఉన్న గొప్పతనమా అని ఏద్దేవ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి భావ ప్రకటన స్వేచ్ఛ స్వాతంత్రం సమాన హక్కులు కలిగి ఉన్నారని వాటిని హరించటం ఎవరికి తగునని అన్నారు. ప్రజా సంక్షేమ పాలన అందిస్తానని నీతులు చెప్పిన జగన్మోహన్‌రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని మరచి ప్రతిపక్షాల ర్యాలీలు సభలో సమావేశాలు ప్రభుత్వానికి వ్యతిరేక కార్యక్రమాలు చేయకూడదని నియంతగా వ్యవహరించడం జగన్ ప్రభుత్వానికి ఏమాత్రం సమంజసం కాదని దీనివలన రానున్న కాలంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరువారిపల్లి శాఖ కార్యదర్శి షేక్ ఖాసీం వలీ, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి జి గాయత్రి, టిడిపి నాయకులు దీకాల పెద్దన్న, బుచ్చిబాబు సిపిఐ మండల నాయకులు జడ బాలకోటయ్య యేసురత్నం, బెంజిమెన్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని కోరుతూ శనివారం సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలులోని దెబ్బల రోడ్డు జంక్షన్లో జరిగిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు భోగిమంటలో జీవోని తగలవేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పౌర హక్కుల సంఘాలు, లాయర్ల సంఘాలు, ట్రేడ్ యూనియన్లు, రాజకీయ పార్టీలు, అన్ని సంఘాలు కలిసి ఐక్య పోరాట వేదికగా ఏర్పడి జీవో నెంబర్ ఒకటిని ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేస్తున్నారు. అన్ని జిల్లాల్లో పోరాట వేదికలు ఏర్పడ్డాయని, ప్రభుత్వం తెలివి తెచ్చుకొని విజ్ఞతతో వ్యవహరించాలని లేకపోతే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో తిరగలేరని అన్నారు. తెలుగు ప్రజల యొక్క పోరాటాన్ని స్వాతంత్రోద్యమాన్ని కూడా అవమానించడమేనని చరిత్ర ఏమాత్రం తెలియని రాష్ట్ర ముఖ్యమంత్రి చరిత్ర చదువుకోవడం మంచిదని అన్నారు. చరిత్ర తెలియకుండా ప్రజల పోరాటాలు తెలియకుండా ఈరోజు నిరంకుశ చట్టాన్ని రుద్దడాన్ని ప్రజలు సహించరని అన్నారు. ఈరోజు బిజెపి ప్రభుత్వంతో రాజ్యాంగానికి ప్రమాదం వచ్చిందని కేంద్రంలో ఉన్న బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలనే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వం అమలు చేస్తుందని మోడీ అడుగుజాడల్లోనే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నడుస్తుందని వారు చేసే ఆజ్ఞలన్నీ ఇక్కడ అమలు చేస్తున్నారని, ఈరోజు ప్రజలు బిజెపిని రాష్ట్రంలో అడుగుపెట్టకుండా తిరస్కరించారని అటువంటి బిజెపి పాలనను జగన్మోహన్‌రెడ్డి ద్వారా పెత్తనం చేస్తున్నదని ఇది మనకు అవమానం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జీవోని రద్దు చేయాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఐక్య పోరాటాలు ద్వారా తిప్పికొడతామని హెచ్చరించారు సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను తీర్చవలసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇటువంటి తప్పుడు జీవోలను తీసుకుని వచ్చి ప్రజా ఉద్యమాలను అణిచివేయడానికి ప్రయత్నిస్తుందని ఇది సరైంది కాదన్నారు. ఫీజియోని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మేధావులు అందరూ కూడా వ్యతిరేకిస్తుంటే, ఇప్పుడు హైకోర్టు కూడా 23 వరకు దీన్ని అమలు చేయవద్దని తీర్పు ఇస్తే దానిమీద ఇప్పటివరకు స్పందించలేదని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఈ జీవోను ఉపసంహరించాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమం ఉధృతం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. సిపిఎం నగర కార్యదర్శి జి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి షేక్ మాబు, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, కంకణాల రమాదేవి, బీ రఘురామ్ సత్యనారాయణపురం శాఖ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, కార్యక్రమంలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఒంగోలు : టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత, నారా చంద్రబాబు నాయుడు అదేశాలమేరకు ఒంగోలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ దామచర్ల జనార్ధన్ పిలుపు మేరకు శనివారం గుంటూరు రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఒంగోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జగన్ ప్రభుత్వం తెచ్చిన చీకటి జీవో నంబరు 1 కాపీలను భోగిమంటలో వేసిన నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం, "సైకో పోవాలి - సైకిల్ రావాలి" అంటూ నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయుకులు మాట్లాడుతూ తెలుగువారందరకి ముందుగా భోగి పండుగ శుభాకాంక్షలు. ఈరోజున నూతన ప్రారంభానికి ఒక శుభ దినం. అదృష్టాన్ని, భోగ భాగ్యాలను ప్రసాదించే పర్వదినం. ప్రతి ఇంట్లో సుఖసంతోషాలతో, సిరిసంపదలతో సుసంపన్నంగా విరజిల్లాలని ఆకాంక్షిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు, కార్పొరేటర్ రవితేజ, బండారు మదన్, కుసుమ కుమారి, పెద్దిశెట్టి అంకరాజు, మాదాసు చంద్ర పాల్గొన్నారు.

బాల బాలికలకు ఆటల పోటీలు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని బొద్దికూరపాడు గ్రామంలో గల బీడీసీఎల్ గ్రంథాలయం ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం భోగి పండుగ సందర్భంగా బాల బాలికలకు వివిధ రకాల పోటీల నిర్వహణ ఏర్పాటు చేశారు. 1 నుండి 5వ తరగతి బాలబాలికలను జూనియర్లుగా, 6 నుండి 10 తరగతి బాలబాలికలను సీనియర్లుగా పరిగణించి విడివిడిగా వివిధ రకాల పోటీలు నిర్వహించారు. బాలికలకు ముఖ్యంగా రంగవల్లికల పోటీలు ఏర్పాటు చేశారు. తదనంతరం జూనియర్లకు రన్నింగ్, సీనియర్లకు రన్నింగ్, స్కిప్పింగ్, వ్యాసరచన, సంక్రాంతి పండుగ ప్రాధాన్యతను వివరిస్తూ అన్ని రకాల పోటీలను ఏర్పాటు చేశారు. గ్రంథ పాలకురాలు పద్మావతి ఆధ్వర్యంలో గ్రామంలోని రామాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఎస్ అంజిరెడ్డి న్యాయ నిర్ణేతగా ఉండి పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు బహుమతి ప్రధానం చేశారు. ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, గ్రామస్తులు యోగిరెడ్డి, వేణు మాధవరెడ్డి, సూరారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నాగయ్య, బలరామిరెడ్డి, రామ చంద్రారెడ్డి, సాయి, భాస్కర్, బాల, బాలికలు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల కలయికే సంక్రాంతి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని అన్ని గ్రామాలలో అందరూ సంప్రదాయ బద్ధంగా జరుపుకునే సంక్రాంతి పండుగలో భాగమైన భోగి పండుగను శనివారం మండలంలోని గ్రామాలలో ప్రజలు ఘనంగా నిర్వహించారు. దేశ విదేశాల్లో నివసించే తెలుగు ప్రజలు సంక్రాంతి సెలవులకు సొంత ఊర్లకు చేరుకోవడం ఆనవాయితీ. ఈ క్రమంలో విద్యా ఉద్యోగ వ్యాపారాల రీత్యా వివిధ ప్రదేశాల్లో నివసించేవారు సంక్రాంతి సెలవులకు గ్రామాలకు చేరుకొని బిజీ బిజీగా గడుపుతున్నారు. ప్రతి ఇల్లు అల్లుళ్ళు కోడళ్ళు విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లి వచ్చిన కొడుకులు కూతుళ్ళతో నిండిపోయి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులపాటు జరుపుకునే సంక్రాంతి పండుగలో భాగమైన మొదటి రోజు భోగి పండుగను వాడవాడల గ్రామాల ప్రజలు ఆనందోహత్సాలతో జరుపుకున్నారు.పండుగ ముందు రోజు శుక్రవారం భోగి మంటలకు కావాల్సిన కట్టల సామాగ్రిని సమకూర్చుకొని శనివారం వేకువజామునే లేచి భోగి మంటలు వేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉల్లాసంగా గడిపారు. మహిళలు పెద్దలు పిల్లలు ఉదయాన్నే భోగి మంటల్లో కాచిన నీటిని తలంటు పోసుకుంటే మంచి జరుగుతుందని పెద్దల నానుడి నూతన వస్త్రాలు ధరించి దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇష్టమైన వంటలు చేసుకుని ఇంటిల్లపాది కుటుంబ సభ్యులు భుజించి కబుర్లు చెప్పుకుంటూ ఆనందంలో మునిగి తేలారు మొత్తం మీద భోగి మంటలలో ఉల్లాసంగా గడిపిన ప్రజలు నేడు సంక్రాంతిని ఆస్వాదించే పనిలో నిమగ్నమై ఉన్నారు.

ఆనవాయితీగా భోగి మంటలు

- కళ తగ్గిన సంక్రాంతి

విశాలాంధ్ర-తాళ్లూరు : సంక్రాంతి పర్వదినం సందర్భంగా మొదటి రోజు శనివారం భోగి పండుగను ప్రజలు ఆనవాయితీగా, మొక్కుబడిగా నిర్వహించుకున్నారు. గతంలో పిల్లలు, పెద్దలు వేకువ జామునే లేచి తమ తమ గృహాల ముందు, నాలుగు రోడ్ల కూడళ్లలో ఆనందోత్సవాల మధ్య భారీ స్థాయిలో భోగిమంటలు వేస్తూ తమ ఉత్సాహాన్ని చాటుకునేవారు. కానీ నేడు భోగిమంటల కళ పూర్తిగా తగ్గినట్లు అయింది. ఏదో ఇంటి ముందు సాంప్రదాయ బద్ధంగా, అట్ట ముక్కలను, కాగితాలను, వేసి మొక్కుబడిగా భోగి మంటలు కార్యక్రమం నిర్వ హించారు. నాలుగు రోడ్ల కూడళ్ళలో ఎక్కడ భారీ స్థాయిలో భోగి మంటలు కనిపి పించిన దాఖలాలు లేవు. ముఖ్యంగా వ్యాపార కేంద్రమైన తూర్పు గంగవరం, మండల కేంద్రమైన తాళ్లూరు, బొద్దికూర పాడు, లక్కవరం, శివరామపురం, తురక పాలెం, దారంవారి పాలెం, పెద్ద గ్రామాలలో భోగిమంటల శోభ ప్రకాశించేది. కానీ నేడు ఎక్కడ భారీ స్థాయిలో భోగి మంటలు వేసిన దాఖలాలు కనిపించలేదు. పెరిగిన ధరలు, మారుతున్న ప్రజల జీవన విధానాలు, వాతావరణంలో వచ్చిన చలి మార్పు, అంశాల వలన సంక్రాంతి పండుగ కళ తప్పినట్లయినది.

శ్రీనివాసరావు సేవాగుణం ఆదర్శనీయం

విశాలాంధ్ర-ముండ్లమూరు : పొట్లూరి శ్రీనివాసరావు సేవాగుణం ఇతరులకు ఆదర్శనీయమని రిటైర్డ్ ప్రధానోపాధ్యా యుడు వేముల బండ శ్రీ షిరిడి సాయి జ్ఞాన మందిర్ ట్రస్ట్ చైర్మన్ గుమ్మడిల్లి వెంకటరావు అన్నారు. మండలంలోని జమ్మలమడక ఎస్టీ కాలనీలో పేద మహిళలకు శనివారం సందర్భంగా 50 మందికి 70 వేల రూపాయలు విలువగల పట్టు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుమ్మడిల్లి వెంకట రావు మాట్లాడుతూ పొట్లూరి శ్రీనివాసరావు పేద కుటుంబం నుండి వచ్చి ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడి తాళ్లూరు మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ తోటి పేద మహిళలకు నిరంతరం సేవ చేస్తూ తన సేవా నిరతిని చాటుకుంటున్నారని ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. జమ్మలమడక పంచాయతీ పరిధిలో గల ఎస్టీ కాలనీవాసులు 50 మందిని గుర్తించి వారికి సంక్రాంతి పండుగ సందర్భంగా నాణ్యతలతో కూడిన 70 వేలు విలువ గల పట్టు చీరలను పంపిణీ చేయడం ఆయన ఔదార్యానికి నిదర్శనం అన్నారు. తనకు ఉన్న దానిలో పేద నిరుపేదలకు గుర్తించి నిరంతరం ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ వారి అభివృద్ధికి పాటు పాడుతున్నారన్నారు. అనంతరం చిన్నారులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొట్లూరి శ్రీనివాసరావును కాలనీవాసులు అభినందనలు తెలిపారు.

ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పొడిగిస్తాం

మంత్రి మేరుగ నాగార్జున హామీ

విశాలాంధ్ర-ఒంగోలు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డితో మాట్లాడి,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని మరో 10 ఏళ్లపాటు పొడిగిస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున దళిత నేత నీలం నాగేంద్రకు హామీ ఇచ్చారు. ఒంగోలులో ఒక ప్రైవేట్ ఫంక్షన్‌కు మంత్రి నాగార్జున హాజరయ్యారు. 2023 జనవరి 23తో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కాల పరిమితి ముగిసిపోతుండడంతో, దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆరు నెలలుగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పొడిగించాలని జగన్ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. విజయవాడలో జరిగిన దళిత విద్యావంతులు మేధావులు రాజకీయ ప్రముఖుల ప్రత్యేక సమావేశాల్లో కూడా, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం పొడిగింపు గురించి నాగేంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఒంగోలు వచ్చిన మంత్రి మేరుగ నాగార్జునను నీలం నాగేంద్ర కలిసి మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం చరిత్రను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అసమాన సమాజంలో దళిత గిరిజనులకు ప్రత్యేక నిధులు కేటాయించి, వారి సంక్షేమం కోసం అమలు చేయాలని 1932 పూనా వడంబడిక చర్చల్లోనే అంబేద్కర్ మాట్లాడారన్నారు. 1975లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దళిత గిరిజన వర్గాలకు ప్రత్యేక నిధులు పేరిట కేటాయింపులు చేశారన్నారు. త్వరలో జాతీయస్థాయిలో బెంగళూరులో, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలుకు సంబంధించి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో సమావేశం జరుగుతుందని, ఈ లోపునే ముఖ్యమంత్రి జగన్ తో మాట్లాడి, చట్టాన్ని పొడిగిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

గోదా రంగనాయక స్వామి కళ్యాణం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : స్థానిక దోర్నాల గ్రామంలో వేంచేసి ఉన్న లక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో గోదా రంగనాయక స్వామివారి కళ్యాణం శనివారం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం పురస్కరించుకొని భక్తులు నెలరోజులపాటు భక్తిశ్రద్ధలతో వేకో జామునే పూజలు నిర్వహించారు. ముగింపు సందర్భంగా శనివారం గోదాదేవి కల్యాణాన్ని నిర్వహించారు. ముందుగా స్థానిక అమ్మవారి శాల నుండి అమ్మవారికి చారను భక్తులు ఊరేగింపుగా తీసుకువచ్చి స్థానిక లక్ష్మం నరసింహస్వామి ఆలయంలో రంగ రంగ వైభవంగా జరిపించారు. ఆలయ అర్చకులు కొండవీటి సుదర్శన చార్యులు, యాగ్నిక స్వాములు శ్రీరంగం పవన్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో జరిగింది. ధనుర్మాసం 30 రోజుల పాశురాల అనంతరం గోదా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగింది. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పిండి వంటలు తయారుచేసి నైవేద్యం సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, కానుకలు సమర్పించారు. అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వైవీ,బాలినేనికి శుభాకాంక్షలు తెలిపిన గుంటక తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర-వెలిగండ్ల : తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ సుబ్బారెడ్డి, మాజీ మంత్రివర్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ బాలినేని వాసును ఒంగోలులో జిల్లా జడ్పీటిసి సంఘం అధ్యక్షులు, వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి శనివారం ఒంగోలులో వారి నివాసలలో కలిసి పుష్పగుచ్ఛ అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి ప్రతి ఒక్కరి కుటుంబంలో భోగభాగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగి సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా విరజిల్లాలని కోరారు.

ఘనంగా ధనుర్మాస ముగింపు

విశాలాంధ్ర-యద్దనపూడి : మండలంలోని చింతపల్లిపాడు శ్రీ చెన్నకేశవ స్వామి వారి యొక్క దేవస్థానం నందు గత నెల రోజులుగా జరుగుతున్న ధనుర్మాస కార్యక్రమాలు ముగింపు సందర్భంగా శ్రీ చెన్నకేశవ స్వామి ఉభయదేవేరుల శాంతి కళ్యాణ కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు శ్రీ నారాయణం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో వేకువనే ప్రభాత సేవలు పారాయణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆగమాచార్య నారాయణ వెంకట సందీప్ దీక్షిత్ కళ్యాణ క్రతవును నిర్వహించి ధనుర్మాస ప్రసత్యాన్ని వివరించారు. తదుపరి తీర్థ ప్రసాద వినియోగము అన్న ప్రసాద వితరణతో కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో గ్రామాలను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ-కేవైసీ చేయించుకోవాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : త్వరలో పీఎం కిసాన్ 13 విడత లబ్ధిదారులకు నగదు విడుదల కాబోతుందని దీనికి అర్హులైన వారు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు శనివారం రైతులను కోరారు. తాళ్లూరు మండలంలో పీఎం కిసాన్‌కు అనర్హులను గుర్తించామని వారి వల్ల ఎలాంటి ప్రమాదం లేదని, అర్హులైన వారిలో సుదూర ప్రాంతాలలో నివసిస్తున్న వారు ఈ కేవైసీ చేయించుకోకుండా 1507 మంది ఉన్నారని వారు వెంటనే ఈ కేవైసీ పూర్తి చేయించుకోవాలని ఆయన తెలిపారు. వివిధ దూర ప్రాంతాలలో నివసించేవారు. గ్రామాలకు వస్తారు కాబట్టి వారు వెంటనే కామన్ సర్వీస్ సెంటర్లకు, మీసేవ కేంద్రాలకు, రైతు భరోసా కేంద్రాలకు, మొబైల్ ఫోన్ ద్వారా అయినా ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని ఆయన తెలిపారు. అప్పుడు మాత్రమే లబ్ధిదారులకు నగదు విడుదలవుతుందని, గ్రామ వ్యవసాయ సహాయకులు వెంటనే వారికి సమాచారం అందించి ఈ కేవైసీ పూర్తి చేసుకునే విధంగా సూచనలు ఇచ్చి, ఈ అవకాశాన్ని వారు సద్వినియోగపరుచుకునేటట్లు చూడాలని ఆయన తెలిపారు.

తైక్వాండో పోటీల్లో చీరాల విద్యార్థుల ప్రతిభ

17 మెడల్స్ సాధించిన విద్యార్థులు

విశాలాంధ్ర-చీరాల : తైక్వాండో పోటీల్లో చీరాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి పథకాల పంట పండించి 17 మెడల్స్ సాధించినట్లు కోచ్ మల్లెల సురేష్ మరియు గూడూరి శాంతి వరప్రసాద్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. బాపట్ల జిల్లా రేపల్లెలోని శ్రీ పత్తిపాటి సీతారామ యోగిని అండ్ శ్రీమతి పోలాటి రాజ్యలక్ష్మి మెమోరియల్ హాల్లో ఈ నెల 11,12,13 తేదీలలో జరిగిన ఏపీ స్టేట్ లెవెల్ తైక్వాండో ఛాంపియన్స్ పోటీలలో చీరాలకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి పతకాల పంట పండించారు. 80 కేజీల సీనియర్స్ విభాగం లోజి శాంతి వర ప్రసాద్ గోల్డ్ మెడల్, జి భాస్కర్ 54కేజీలవిభాగంలో బ్రాంజ్ మెడల్,సి హేచ్ అభి58 కేజీల విభాగంలో సిలవర్ మెడల్, పి సుభాని 74 కేజీల (సిల్వర్) మెడల్సా ధించారని, జూనియర్ విభాగంలోఎమ్ మాక్సిమస్ 49 కేజీ (బ్రానజ్),ఎమ్ కలవరి గిరి 51కేజీ (గోల్డ్),జి కుమార్ రవి 53 కేజీ (గోల్డ్),ఎమ్ శైలజ (ఫిమేల్) 62 కేజీ (గోల్డ్), క్యాడేట్ విభాగం లోజి దేవా కుమార్ 35 కేజీ (సిల్వర్)సబ్ జూనియర్స్ విభాగంలో ఐ రాహుల్ 37 కేజీ (గోల్డ్), కే తేజ శ్రీ (ఫిమేల్) 20 కేజీ (గోల్డ్), జి రోహన్ తేజ 30 కేజీ (గోల్డ్),కే శ్రీరామ్ 39 కేజీ (సిల్వర్),జి కుషాల్ 24 కేజీ (బ్రానజ్), జి కాజల్ రాఘవ 25 కేజీ (ఫిమేల్) (బ్రానజ్), పితరుణ్ కుమార్ 35 కేజీ (సిల్వర్) ఏ సుశాంత్ కళ్యాన్ 27 కేజీ (బ్రానజ్),రేపల్లె లో జరిగిన పోటీల్లో గోల్డ్ మెడల్స్ సాధించిన క్రీడాకారులు త్వరలో జరగబోయే నేషనల్స్ లో పాల్గొంటారని తెలిపారు. ఫిబ్రవరి 10,12 తేదీలలో మహారాష్ట్రలోని నాసిక్ లో జరగబోయే నేషనలల్స్ కు ఎంపికైన సీనియర్ తైక్వండో క్రీడాకారుడుజి శాంతి వర ప్రసాద్ పాల్గొంటారని, ఈ నెల 29,30న బెంగ ళూరులో జరగబోయే జూనియర్ నేషనల్స్‌కు ఎమ్ కల్వరి గిరి,జి కుమార్ రవి,ఎమ్ శైలజ (ఫిమేల్)లు ఈ నెల 19, 20 తేదీలలో చెన్నైలో జరగబోయే సబ్ జూనియర్స్ నేషనల్స్‌కు ఐ రాహుల్,కేతేజశ్రీ (ఫిమేల్), జి రోహన్ తేజలు పాల్గొంటారని తెలిపారు. పథకాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిస్ట్రిక్ట్ ఇంచార్జి పి సుబ్రమణ్యం, టైక్వండో కోచ్‌లు మల్లెల సురేష్, జి శాంతి వర ప్రసాద్, మల్లికార్జున పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-పీసీపల్లి : సంక్రాంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి యూత్ ఆధ్వర్యంలో పీసీపల్లి మండల కేంద్రంలో జిల్లా స్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఇరుజట్లలోని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి యువతలో ఉత్సాహాన్ని నింపారు. టోర్నమెంట్ నిర్వాహకులు రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. చింతలచెరువు సత్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం యువతలో ఉత్సాహాన్ని నింపే విధంగా క్రీడలను ప్రోత్సహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఉత్సాహంగా పాల్గొనాలని గవర్నమెంట్ నిర్వాహ కులకు అభినందనలు తెలియజేశారు. వైసిపి నాయకులు సత్యంరెడ్డి, లింగారెడ్డి, గోపాల్ రెడ్డి, రవీంద్రారెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి ఫణీంద్రరెడ్డి, రాముయాదవ్, మురళి యాదవ్ పాల్గొన్నారు.

సంక్రాంతి ఆటలు పోటీలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ఐద్వా జేవీవీ ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు సంతనూతలపాడులోని ఎస్బిఐ బ్యాంకు సెంటర్ నందు ఐద్వా జె వేవి ఆధ్వర్యంలో శనివారం మహిళలకు ముగ్గుల పోటీలు బాలబాలికలకు మ్యూజికల్ చైర్స్ లెమన్ స్పూన్ స్కిప్పింగ్ రన్నింగ్ రేస్ తదితర పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి టి ప్రమీల సాధించగా ద్వితీయ బహుమతి వీ జ్యోతి తృతీయ బహుమతి వి శివకుమారి కన్సోలేషన్ బహుమతి వి విజయలక్ష్మి లు సాధించారు .మ్యూజికల్ చైర్స్ లో ప్రథమ బహుమతి ఆర్ జీవిత ద్వితీయ బహుమతి వి శివ జ్యోతిలు సాధించగా స్కిప్పింగ్‌లో ప్రథమ బహుమతి పి లక్ష్మీ బాలాజీ ద్వితీయ బహుమతి వి యామిని సాధించారు. లెమన్ స్పూన్ విభాగంలో ప్రథమ బహుమతి వి అంజలి ద్వితీయ బహుమతి సిహెచ్ ప్రియాంక సాధించగా రన్నింగ్ రేస్‌లో ప్రథమ బహుమతిని నిఖిల్ ద్వితీయ బహుమతిని కుమార్ సాధించారు. ముగ్గుల పోటీలలో 20 మంది మహిళలు పాల్గొనగా ఆటల పోటీలలో సుమారు 100 మంది బాల బాలికలు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. ముగ్గుల పోటీలకు న్యాయ నిరీ?తగా డాక్టర్ ఎన్ రాదాదేవి వ్యవహరించారు. కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి ఎన్ మాలతి నాయకురాలు బి పద్మ కే బుజ్జి, బాలాజీ, శ్రావణి, జేవీవీ జిల్లా నాయకులు కోదాటి కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, డైఫీ నాయకులు ఆర్ జార్జి, ఎస్ రాజేష్, ఎం కార్తీక్, చిట్టెంశెట్టి అజయ్ పాల్గొన్నారు.

కనిగిరి ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజక వర్గ ప్రజలకు రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి శనివారం సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రజలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయన్నారు. కనిగిరి ప్రజలు సంక్రాంతికి స్వాగతం పలుకుతూ సంబరాల కాంతిని వెదజల్లే భోగిమంటలు మన కష్టాలను హరించాలని, ప్రజలం దరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సిరిసంపదలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఘనంగా భోగి

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని అన్ని గ్రామాల్లో భోగి పండగ శనివారం ఘనంగా జరుపుకున్నారు. అచ్చమైన తెలుగు పండుగలైన భోగి, పొంగల్, కనుమ అంటూ ముచ్చటగా మూడు రోజులు జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ. అందులో మొదటి రోజు వచ్చే భోగి పండుగ అంటే ముందుగా గుర్తు వచ్చేది..భోగి మంటలు.. వేకువ జాము నుండే అందరూ చలి మంటలు వేసుకుని, ఆ మంటలపై భోగి పళ్ళు కాచి, తలంటు పోసుకోవడం జరుగుతుంది. ఈ తెలుగు పండుగలో అనేక సంప్రాదాయలను అనుసరిస్తూ ఎంతో ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు.

జగన్ ప్రభుత్వం పోవాలి - సైకిల్ ప్రభుత్వం రావాలి

విశాలాంధ్ర-పెద్దారవీడు : జగన్ ప్రభుత్వం పోవాలి సైకిల్ ప్రభుత్వం రావాలని దళితులను మోసం చేస్తున్న దళిత మంత్రి కందుకూరు ఘటనలో నలుగురు దళితులు చనిపోతే కనీసం దళిత మంత్రి వారి కుటుంబాన్ని పరామర్శించడం కూడా చేయకపోవడం సిగ్గుచేటని పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు తెలుగుదేశం పార్టీ కార్యాలయం దగ్గర శనివారం భోగి పండుగ సందర్భంగా ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో భోగి మంటలు వేసి భోగి పండుగ ఘనంగా నిర్వహించారు. భోగిమంటలలో ప్రభుత్వం తెచ్చిన నల్ల జీవోల కాగితాలను మంటల్లో వేసి భోగి పండుగ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పెట్టుతున్న వంటి రోడ్ షోలకు గాని బహిరంగ సభలకు గాని ప్రజలు ఎక్కువ మంది తరలిరావడం సూచి ఓర్చుకోలేక ఈ ప్రభుత్వం అనేక జీవోలు తెస్తూ చంద్రబాబు నాయుడుకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్చుకోలేక కనీసం భద్రత కల్పించడంలో కూడా ఈ ప్రభుత్వం విఫలమైందని కందుకూరు బహిరంగ సభలో ఎనిమిది మంది చనిపోగా వారిలో నలుగురు దళితులే ఉన్నారని చనిపోయిన దళితులకు ఈ ప్రభుత్వం రెండు లక్షల పరిహారం ఇచ్చి చేతులు దులుపు కుందని విమర్శించారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న దళిత మంత్రి ఇప్పటికీ ఆ కుటుంబాలను ఓదార్చక పోవడం చాలా బాధాకరమైన విషయమని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ అనేక బడుగు బలహీన వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వం మోసం చేస్తుందని, తెలుగుదేశం పార్టీ నాయకులపైన కార్యకర్తల పైన పెట్టిన కక్ష సాధింపు చర్యలు వేధింపులు ఇకనైనా మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి, గొట్టం శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మ గంగరాజు, ఎంపీటీసీ దండ వెంకటేశ్వరరెడ్డి, సర్పంచి ఇండ్ల రామకృష్ణారెడ్డి, జెడ్డా రవి, తిరుమలరెడ్డి వెంకటరెడ్డి, నక్క శ్రీను, తోకల ఎల్లయ్య మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నలుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పోలవరం గ్రామ శివారు పొలాల్లో పేకాట శిబిరంపై ఎస్ఐ ఎస్ మల్లికార్జునరావు తమ సిబ్బందితో శనివారం దాడి చేశారు. ఆయన మాట్లాడుతూ ముందుకు సమాచారంతో ఈ దాడి చేసి నలుగురు పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుంచి5 వేల180 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. వీరిని త్వరలో కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు మండలంలో కోడిపందాలు పేకాట శిబిరాలు నిర్వహిస్తే వారి వెనుక ఎవరన్నా కఠినంగా శిక్షిస్తామని ఎస్ఐ హెచ్చరించారు. దాడిలో పాల్గొన్న వారిలో మహేష్. ప్రేమ్ నిధి. మరియబాబు. ఏసుబాబు ఏసుబాబు. కాశీ రావు. కాశీరాజు తదితరులు పాల్గొన్నారు.

పునుగోడు రిజర్వాయర్‌కి వెలిగొండ జలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-కనిగిరి : మాకేరు నదిపై పునుగొడు రిజర్వాయర్‌కి వెలిగొండ జలాలు ఇవ్వాలని కోరుతూ మాకేరు నది పరివాహక పంచాయతీ లైన పుణుగోడు, గార్లపేట, బొమ్మిరెడ్డి పల్లి, తాళ్లూరు, గుడిపాడు, మేకపాడు బైనపాలెం స్థానిక ప్రజాప్రతినిధులు తాళ్లూరు గ్రామ సచివాలయంలో శనివారం సమావేశమయ్యారు. వెనుకబడిన ప్రాంతమైన ఆయా గ్రామాల్లో రాబోవు ప్రజలు స్థానికంగా బతికే పరిస్థితి రావాలంటే వెలిగొండ జలాలతో పుణుగోడు రిజర్వాయర్ ని నింపడమొక్కటే పరిష్కరమని కనిగిరి మండల వైస్ ఎంపిపి లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు షేక్ రహీం పేర్కొన్నారు. జలాల సాధన కోసం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్ ను కలుద్దామన్నారు.

'స్నేహ హస్తం' సాయం

విశాలాంధ్ర-కనిగిరి : సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సుధీర్ బాబు ఆధ్వర్యంలో కనిగిరి తహశీల్దార్ ఉయ్యాల పుల్లారావు సహకారంతో ఒక పేద కుటుంబానికి సాయం చేసి పండగ ఆనందం నింపారు. కట్ట వెంకటేశ్వర్లు, సరోజ దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతూ, కుటుంబ పోషణ కొరకు తన పిల్లలను చిత్తు కాగితాల సేకరణ చేస్తూ వచ్చిన డబ్బుతో కుటుంబాన్ని గడుపుతున్నారు. ఎమ్మార్వో ఉయ్యాల పుల్లారావు సహకారంతో ఒక నెలకు సరిపడా బియ్యం నిత్యవసర వస్తువులు పిల్లలకు తినుబండారాలను స్నేహ హస్తం ఆధ్వర్యంలో అందించడం జరిగింది. స్నేహ హస్తం సభ్యులు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలను ప్రారంభించిన వంశీధర్ రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : పొదల కుంటపల్లి గ్రామంలో డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలను మాజీ ఎంపీపీ కడప వంశీధర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. కబడ్డీ పోటీల్లో 25 జట్లు పాల్గొన్నాయి. కబడ్డీ పోటీల్లో గెలుపొందిన జట్లకు రూ.15 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.7500 అందజేయునట్లు ఆయన తెలిపారు.

పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-మద్దిపూడి : పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి కేంద్రాలకు ప్రభుత్వం అందజేస్తున్న బలవర్ధక ఆహారాన్ని అందరు ఉపయోగించుకోవాలని జిల్లా సివిల్ సప్లై అధికారి అధికారి మండల ప్రత్యేక అధికారి, ఉదయ భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్ర మైన నడిగడ్డ అంగన్వాడి కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఎదుర్కొంటున్న పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాలకు పౌష్టిక ఆహారాన్ని అందజేస్తున్నాయన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవడం చాలా అవసరం అన్నారు. హౌసింగ్ డే సందర్భంగా, మండలంలోని రావెళ్ల వారి పాలెం, చీమట గ్రామాలలో నిర్మిస్తున్న జగనన్న జగనన్న కాలనీలను పరిశీలించారు. లబ్ధిదారులతో వేగంగా ఇల్లు నిర్మించుకొని బిల్లులు పొందాలని సూచనలు ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, జి విజయలక్ష్మి, ఎంపీడీవో ఎన్ సుదీప, హౌసింగ్ ఏఈఆర్ వెంకటేశ్వర్లు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆనంద ఆశ్రమంలో ధనుర్మాస వ్రతం

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో భైరవానంద స్వామి ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ పురస్కరించుకుని శ్రీరమా సమేత, శ్రీ వెంకట సత్యనారాయణ స్వామి వారి వ్రతం కనుల పండగగా శనివారం నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అష్టోత్తర, సహస్ర నామార్చనలు నిర్వహించారు. స్వామి వారి కథలు, స్వామి వారి వ్రత మహాత్యాలను అర్చక స్వాములు వివరించారు. అనంతరం మహానైవేద్యాలు సమర్పించి హరతులిచ్చారు. వచ్చిన భక్తులకు భైరవానంద స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పెదన్నపాలెం గ్రామానికి చెందిన సానికొమ్ము చిన్నగాలిరెడ్డి అన్నదానం చేశారు. సాయంత్రం అయ్యప్ప స్వామి పడి పూజ, భజనలు, మకరజ్యోతి ప్రజ్వలన చేశారు.

ఎంపీపీ ఉషామురళీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ ఆధ్వర్యంలో భోగి పండగ సందర్భంగా ముగ్గుల పోటీలు, స్లో బైక్ రేస్ పోటీలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల నుంచి ఆసక్తి గల మహిళలు పాల్గొని అందమైన ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. ఎంపీపీ ఉషామురళీ మరి కొందరు నిర్ణేతలు ముగ్గులు పరిశీలించి ప్రతిభ చాటిన తోట కళావాతి, వల్లపునేని భూలక్ష్మీ, యర్రగొర్ల లక్ష్మీ, మాచవరపు చెంచమ్మలకు వరసగా ఆకర్షణీయమైన బహుమతులను అందజేశారు. అనంతరం యువకులకు స్లో బైక్ రేస్ నిర్వహించి ఎంపీపీ, సర్పంచ్ తోట వెంకటేశ్వర్లు బహుమతులను అందించారు. ఈ పోటీలతో గ్రామంలో పండగ వాతావరణం మరింత ఆహ్లాదంగా మారింది.

బోడవాడిలో ఇల్లు దగ్ధం

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తూర్పు బోడవాడలో నివాస గృహం దగ్ధమై సుమారు మూడు లక్షలు ఆస్తి నష్టం సంబంధించినట్లు బాధితులు తెలిపారు. పండుగ సందర్భంగా పిండి వంటలు చేస్తుండగా గ్యాస్ లీక్ అయి ప్రమాదవశాత్తు మంటలు లేసి ఇల్లు దగ్ధమైంది. అగ్నిమాపక యంత్రం వచ్చి మంటలను అదుపు చేసింది. ఈ విషయం తెలుసుకున్న తహసిల్దార్ ప్రసాద్ శనివారం అగ్నికి ఆహుతైన చంబేటి చినమాల్యాద్రి గృహాన్ని పరిశీలించారు. ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇప్పిచ్చేందుకు కృషి చేస్తానని బాధిత కుటుంబానికి తాసిల్దార్ చెప్పారు.

వైఎస్సార్ బీమా పథకం నగదు పంపిణీ

విశాలాంధ్ర-మద్దిపూడి : వైయస్సార్ బీమా పథకం ఓ వరం లాంటిదని సర్పంచ్ కదిరి భాస్కరరావు అన్నారు. మండల కేంద్రమైన మద్దిపూడి ఎస్సీ కాలనీకి చెందిన గురిజాల నరసింహారావు మరణించగా అతని కుటుంబ సభ్యులకు భీమా నగదు పదివేల రూపాయలు మట్టి ఖర్చులకై పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఎస్ శ్రీనివాసులు వెల్ఫేర్ అసిస్టెంట్ బోయరాజు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ లోగిళ్లలో భోగి సందడి

విశాలాంధ్ర-పీసీపల్లి : తెలుగువారి పెద్ద పండుగ మకర సంక్రాంతికి ముందు రోజు వచ్చే పండుగనే భోగి పండుగ అంటారు. సంక్రాంతిలో భాగంగా ముందుగా వచ్చే భోగి పండుగను మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు వారి ఇంటి ముంగిళ్ళలో భోగి పండగ కలలు నింపింది. మండలంలోని ప్రజలు తెల్లవారుజామునే నిద్రలేసి ఇంటి ముందు పెద్దపెద్ద భోగి మంటలు వేశారు. ఇంటి ముందు కల్లాపి చల్లి రంగురంగుల భోగి కుండల ముగ్గులు తీర్చిదిద్దారు. ముగ్గుల చుట్టూ చెరుకుగడలు నిలబెట్టి సంక్రాంతికి స్వాగతం పలికారు. పెద్దలు పిల్లలు భోగి పండ్లు పోశారు. ఈ సంవత్సరం పాడిపంటలతో గ్రామాలు సుభిక్షంగా ఉండడంతో ప్రజలు ఈ పండుగను ఆనందంగా జరుపుకుంటున్నారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రతి పోటీల్లోనూ చిన్నలు పెద్దలు పాల్గొని సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.

పందెం రాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని అన్నపురెడ్డిపల్లి కొత్తపల్లి గ్రామ శివారు ప్రాంతాలలో శనివారం కోడిపందాల శిబిరంపై స్థానిక ఎస్సై ఏ నాగేశ్వరరావు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. గ్రామ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ 2400 రూపాయలు రెండు కోళ్లను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశామని తెలియజేశారు. కోడి పందాలు పేకాట గుండాట లాంటి క్రీడలను నిషేధించడం జరిగిందని సాంప్రదాయ క్రీడలైన కబడ్డీ క్రికెట్ బ్యాట్మెంటన్ వాలీబాల్ తదితర క్రీడలను ప్రోత్సహించాలని తెలియజేశారు. మండలంలో పేకాట కోడి పందాలు జూదం లాంటి క్రీడలు నిర్వహిస్తే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన తెలుగు యువత అధ్యక్షుడు ఫిరోజ్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ శనివారం సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి ఎన్టీఆర్ చాటి చెప్పారని అన్నారు. రాష్ట్రంలో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు సారథ్యంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని ఆకాంక్షించారు. కనిగిరి ప్రజలు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మద్దతుగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సంక్రాంతి పల్లెల పండుగ .రైతుల పండగ. మన అక్క చెల్లెమ్మల పండగ మొత్తంగా మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే అచ్చ తెలుగు పండగ అని ఫిరోజ్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబం ఆనందంగా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

సంక్రాంతి శుభాకాంక్షలు

ఎస్సై దాసరి రాజారావు

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలం స్థానిక ఎస్సై డి.రాజారావు సంక్రాంతి పండుగను మండలంలోని ప్రజలు ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి. ప్రతి తెలుగు లోగిలి పాడిపంటలు, సిరిసంపదలతో నిండాలి. తెలుగువారు ప్రపంచంలో ఏ మూలన ఉన్నా సంక్రాంతిని ఘనంగా జరుపుకుంటారు. వారందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు. తెలుగుతనం ఉట్టిపడేలా ముంగిళ్ళలో ముగ్గులు, ఆటపాటలు, పిండి వంటల ఘుమఘుమలు, గంగిరెద్దుల విన్యాసాలు, బంధుమిత్రుల కోలాహలాల నడుమ పండుగని జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని ఎస్సై దాసరి రాజారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన బీఎంసీ

విశాలాంధ్ర-పామూరు : మండల టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక తూర్పు కోడిగుడ్లపాడు రోడ్డులోని ఎర్రమట్టి గ్రౌండ్‌లో మాజీ జెడ్పీటిసి బొల్లా మాల్యాద్రి చౌదరి శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు యువకులను ఐక్యతకు గెలుపు ఓటములతో సంబంధం లేకుండా యువకులు ఆటల పోటీలు నిర్వ హించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి శ్రీను, మన్నం రమణయ్య, పువ్వాడి రామారావు, ఖాజా రహంతుల్లా, గోళ్ళ వెంకటేశ్వర్లు, యారవ శ్రీను, గుంటుపల్లి నాగమల్లి, పులి నాయబ్, దయిండే శివ శంకర్, చిన హాజరత్, కావేటి రసూల్, ఫత్తు మస్తాన్, గుత్తి మహేష్, మండ్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.